అశ్వారావుపేట: గణపతి ఆలయంలో పూజ చేస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేట: బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న మెచ్చా

ములకలపల్లి: ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభిస్తున్న నాయకులు

ములకలపల్లి: సాయిబాబా ఆలయం వద్ద బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో నాయకులు

అమ్మలారా.. నన్ను 'మెచ్చా'లి..
తప్పక గెలిపించాలి

అశ్వారావుపేట, నవంబర్ 3: ''అమ్మా.. గడిచిన ఐదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేశాను. అందుకే.. మీరు నన్ను మెచ్చాలి. ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి, తప్పక గెలిపించాలి'' అని మద్దిరావమ్మ అమ్మవారిని, కన్యకాపరమేశ్వరి అమ్మవారిని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు వేడుకున్నారు. తనను ఆశీర్వదించాలంటూ గణపతి దేవుడిని కూడా కోరుకున్నారు. పట్టణంలోని ఈ ముగ్గురి ఆలయాల్లో ఆయన శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పాత మెయిన్ బజార్ నుంచి చింతల బజారు వరకు పాదయాత్రగా ప్రచారం సాగించారు. పట్టణంలోని దొంతికుంట, మద్దిరావమ్మ సెంటర్‌కు చెందిన 15 కుటుంబాల వారు మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు-నాయకులు పైడి వెంకటేశ్వరరావు, జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, చిట్లూరి ఫణీంద్ర, కోటగిరి సీతారామస్వామి, యూఎస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, సంకా ప్రసాద్, మందపాటి రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, జి.వెంకటేశ్వరరావు, చిప్పనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పూజలు

ఇంటింటి ప్రచారం

ములకలపల్లి, నవంబర్ 3: మెచ్చా నాగేశ్వరరావు గెలిపించాలని కోరుతూ ములకలపల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు-నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెహరామణి, శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, కొండవీటి రాజారావు, బండి కొమరయ్య, బిక్కుమళ్ల సుధాకర్, కోండ్రు సుందర్‌రావు, తాటి ప్రవీణ్, పామర్తి గోపి, గంట్రు కృష్ణ, పుష్పాల సాయి, జైభీమ్ నరసింహ, పొక్కిలి రాజు, కొట్టే శేషు, ఏసుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ, నవంబర్ 3: బీఆర్ఎస్ మండల విస్తృత సమావేశాన్ని ఎంపీ నామా నాగేశ్వరరావు శుక్రవారం చండ్రుగొండలో నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నాయకుడు సంగొండి రాఘవులు (దామరచర్ల)ను నియమించారు.

దమ్మపేట, నవంబర్ 3: మండలంలోని ఆర్లపెంట గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ యువ నాయకుడు పైడి సాయికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం సాగింది. సర్పంచ్ ముత్యాలరావు, ఉప సర్పంచ్ మల్లేష్, ఎంపీటీసీ సభ్యురాలు సోడెం మహాలక్ష్మి, అంకంపాలెం సర్పంచ్ కాకా భారత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో నేడు మెచ్చా పర్యటన

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 3: ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండలంలోని అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం, నర్సాపురం పంచాయతీల్లో పర్యటిస్తారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు ఒక ప్రకటనలో ఈ వివరాలు తెలిపారు. పర్యటనను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని కోరారు.

దమ్మపేట: ఆర్లపెంటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

చండ్రుగొండ: పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాఘవులును ప్రకటిస్తున్న ఎంపీ నామా

ఏసీలో తాచుపాము ప్రత్యక్షం

సత్తుపల్లి టౌన్, నవంబర్ 3 : సదాశివునిపాలెంలో గొర్ల కోటయ్య నివాసంలోని ఏసీలో తాచుపాము దూరింది. కొద్దిరోజులుగా వాతావరణం చల్లగా ఉండటంతో ఏసీ స్విచ్ ఆన్ చేయడం లేదు. ఇటీవల పగటి ఉష్ణోగ్రతలు పెరిగి రాత్రుళ్లు చలిగా ఉంటుంది. దీంతో ఆ ఇంటి యజమాని ఏసీ స్విచ్ ఆన్‌చేశాడు. ఆ ఏసీ నుంచి శబ్దాలు వస్తుండడంతో మెకానిక్‌కు చూపించాడు. శుక్రవారం ఏసీ టెక్నీషియన్ వచ్చి ఏసీ మెషిన్‌బోర్డు ఊడదీశాడు. ఏసీలో హాయిగా సేదతీరుతూ తాచుపాము కనిపించింది. యజమాని ఆ తాచుపామును హతమార్చాడు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ముదిగొండ, నవంబర్ 3: స్టేప్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష జరుగుతున్న తీరును డీఈవో సోమశేఖర శర్మ శుక్రవారం పరిశీలించారు. న్యూలక్ష్మీపురం, బాణాపురం పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థుల పరీక్ష రాస్తున్న తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగుర్చటం, సిలబస్‌లో మార్పులు తదితర అంశాలను పరిశీలిస్తారన్నారు. అనంతరం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల నియమావళిని

కచ్చితంగా పాటించాలి

రిటర్నింగ్ ఆఫీసర్ రాంబాబు

ఎన్నికల నోటిఫికేషన్‌ను ప్రదర్శిస్తున్న రిటర్నింగ్ ఆఫీసర్ రాంబాబు

అశ్వారావుపేట, నవంబర్ 3: ఎన్నికల నియామవళిని అభ్యర్థులంతా కచ్చితంగా పాటించాలని నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ పి.రాంబాబు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేశారు. దానిని నోటీస్ బోర్డులో ఉంచారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదీ వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 13న నామినేషన్ల పరిశీలన, 15న మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని వివరించారు. అశ్వారావుపేట గిరిజన నియోజకవర్గాన్ని సమస్యాత్మక ప్రాంతంగా ఎన్నికల సంఘం గుర్తించినట్లు తెలిపారు. అందుకే ఇక్కడ పోలింగ్ సమయాన్ని ఉదయం 7.00 నుంచి సాయంత్రం 4.00 గంటలకు కుదించిందని వెల్లడించారు. 30న పోలింగ్ ఉంటుందని, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడుతాయని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తమకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.4.50 లక్షలు పట్టివేత

అశ్వారావుపేట, నవంబర్ 3: ఎన్నికల నిబంధనలకు మించి తీసుకెళ్తున్న నగదును పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని కొత్తూరు చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. గణపవరం గ్రామస్తుడు శ్రీనివాసరావు నుంచి రూ.2,02,390, బుట్టాయిగూడెం గ్రామస్తుడు బి.వెంకన్నబాబు నుంచి రూ.2,48,000 స్వాధీనపర్చుకున్నారు. ఈ నగదుకు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో ఎస్సై శ్రీకాంత్ సీజ్ చేశారు.

ప్రజారోగ్య రక్షణ.. మనందరి బాధ్యత

సమావేశంలో పాల్గొన్న సీడీపీవో, ఆరోగ్య కార్యకర్తలు

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 3: ప్రజారోగ్య రక్షణ.. మనందరి బాధ్యతని ఐసీడీఎస్ సీడీపీవో రోజారాణి అన్నారు. స్థానిక పాత పీహెచ్‌సీ ఆవరణలో పట్టణ ఆరోగ్య సిబ్బంది సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజారోగ్య రక్షణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జనావాసాల్లో మురుగు నీరు, చెత్తాచెదారం లేకుండా చూడాలని చెప్పారు. ఇళ్లు, పరిసరాల్లో పరిశుభ్రత ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలన్నారు. సీహెచ్‌వో జయశ్రీ, హెచ్‌వీ శాంత, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

సత్తుపల్లి, నవంబర్ 3 : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు సజావుగా జరగాలని ప్రజలు ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కిష్టారం, యాతాలకుంట గ్రామాల్లో సీపీ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ మోహన్‌బాబు మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రతిఒక్కరూ ఎన్నికల నియమ, నిబంధనలు పాటించాలని, ఓటుహక్కు స్వేచ్ఛగానిర్వహించుకునేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

సత్తుపల్లి రూరల్, నవంబర్ 3 : అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం నారాయణపురం గ్రామానికి చెందిన గోగులమూడి బాలాజీరెడ్డి, శ్వేత దంపతులు అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం(భిక్ష) ఏర్పాటు చేశారు. తొలుత అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.